హైదరాబాద్‌లోని పాతబస్తీలో బందోబస్తు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

శుక్రవారం పాతబస్తీలోని మక్కా మసీదులో ప్రార్థనలు చేసి తిరిగి వెళ్తున్న ముస్లింలు

హైదరాబాద్ వార్త

మక్కా మసీదులో సామూహిక ప్రార్థనలు ప్రశాంతం

చార్మినార్, ఆగస్టు 26 ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పాతబస్తీలో శుక్రవారం జరిగిన సామూహిక ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయి. పోలీసు ఉన్నతాధికారులు, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి, ముస్లీం మత పెద్దలంతా ప్రార్థనలు ప్రశాంతంగా చేయాలని, ఎలాంటి అల్లర్లు, ర్యాలీలు, ఆందోళనలు చేయరాదని ముందస్తుగానే చేసిన సూచనలు ఫలించాయి. ఏ ఉద్దేశంతో నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారో? అది నెరవేరిందని, పోలీసులు రాజీసింగ్‌ను జైలుకు తరలించారని, ఇక ఆందోళనలు వద్దని మతపెద్దలు చేసిన ప్రకటనలు బాగానే పని చేశాయి. ఈ శుక్రవారం జరిగే సామూహిక ప్రార్థనల తరువాత అల్లర్లు చెలరేగే ప్రమాదం ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో పోలీసు ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాలలో గట్టి బందోబస్తును నిర్వహించారు. ముఖ్యంగా దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో చార్మినార్, మక్కా మసీద్, శాలిబండ, గట్టారహౌస్, మదీనా ప్రాంతాలతో పాటు సున్నితమైన ప్రాంతాలలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించి పరిస్థితిని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. చార్మినార్ వద్ద నినాదాలు చేసిన ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం సమయంలో నగర పోలీసు కమీషనర్ సీవి.ఆనంద్ పాతబస్తీ చార్మినార్‌తో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. పాత బస్తీలో ప్రశాంత వాతావరణం ఉందని పేర్కొన్నారు. దీంతో మధ్యాహ్ననం తరువాత వ్యాపారులు నిర్భయంగా తమ షాపులు తెరిచి వ్యాపారలు చేసుకున్నారు.

భజరంగ్‌సేనా ప్రతినిధులను అరెస్ట్ చేసిన పోలీసులు

గన్‌ఫౌండ్రి,ఆగస్టు 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, సూచనల మేరకు పోలీసులు బిజెపి శాసనసభ్యులు టి.రాజాసిం గ్‌పై పిడియాకు నమోదు చేసి, జైల్‌కు తరలించడం పట్ల భజరంగ్‌సేనా తీవ్రంగా ఖండించారు.శుక్రవారం రాజాసింగ్‌కు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ భజరంగ్‌సేనా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త, సిటి కార్యదర్శి సూర్యశుక్లా, మహేందర్, శ్రీకాంత్,భజరం గ్‌సేనా అధ్యక్షులు శివప్రసాద్‌లను అరెస్ట్ కాచిగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్పీడ్ 60 దాటితే భారీ జరిమానాలే

ఛలానాలే ఛలానాలు

వారం రోజుల వ్యవధిలోనే 47 వేల కేసులు

వేగ నియంత్రణకు సిసి కెమెరాల నిఘా

యూ టర్న్‌లో చాటుమాటుగా ఫొటోలు

కొడుతున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ ఆగస్టు 26 ప్రభాతవార్త : సర్కారు ఖజానా నింపేందుకు గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని ప్రభుత్వ శాఖలు పోటీ పడుతున్నాయా? సర్కారు ఆదేశాలతోనే ఈ పని చేస్తున్నారా?? అంటే ఔను అనే సమాధానాలే ప్రజల నుండి వినవస్తున్నాయి. అటు రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా వేగ నియంత్రణకు పోలీసులు, రవాణా శాఖ, జిహెచ్‌ఎంసి అధికారులు చర్యలు చేపడుతున్నారు. స్పీడ్ లిమిట్ దాటి వెళితే డేగ కళ్లతో చూస్తున్న సిసి కెమెరాల ద్వారా సదరు వాహన దారుడిని గుర్తించి జరిమానాలను విధించి సదరు వాహనదారుడి చిరునామాకు పోస్టులో ఛలానాలను పంపిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

కాసులు కురిపిస్తున్న ఛలానా.. నగర రోడ్లపై రయ్ రయ్ మంటూ వేగంగా దూసుకువెళ్లే వాహన దారులు జర జాగ్రత్త అంటున్నారు. . మీకు భారీ ఛలానాలు విధించేందుకు నగర రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఉదయం 7.00 గంటలయ్యిందంటే చాలు వారు మీకు ఛలానాలు విధించే పనిలో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. స్కూలు పిల్లలను తీసుకువెళ్లే స్కూల్ వ్యాన్లు మొదలు కొని బస్సులు, ఆటోలు వేటినీ వదలడం లేదు. వాహనాల వేగం గంటకు 60 కి.మీ వేగం దాటిందంటే చాలు పోలీసులు ఇక మీకు ఛలానా విధించడం ఖాయం. .. బస్సులు, లారీలు లాంటి భారీ వాహనాలు గంటకు 50 కిమీ వేగం లోపునే వెళ్లాలని, లేదంటే పెనాల్టీలు కట్టుకోక తప్పదని పోలీసులు ఖరాఖండిగా చెబుతున్నారు. బాగా లేని రోడ్లపై ఎలాగూ స్పీడ్‌గా వెళ్లలేమని చెబుతున్న యువత చక్కని రోడ్డు కనిపించిందంటే చాలు తుర్రుమని వేగంగా తమ వాహనాలను పరుగులు పెట్టిస్తున్నారు. ఇలాంటి వారే తమ టార్గెట్‌గా పోలీసులు తమ పని తాము చేసేసుకుంటున్నారు. రహదారులపై నిర్దేశిత వేగ పరిమితిలో మీ మీ వాహనాలు నడిపించక తప్పదని, అలా నడపకుంటే భారీ జరిమానాలు తప్పవని వారు హెచ్చరిస్తున్నారు. ఖైరతాబాద్ భారీ గణేష్‌ను చూసేందుకు రాజధాని హైదరాబాద్ వాసులే కాదు, తెలుగు రాష్ట్రాల నుండి భారీగా జనం తండోప తండాలుగా తరలి వస్తుంటారు. ఈ క్రమంలో హైదరాబాద్ రహదారులపై వేగ నియంత్రణ తప్పని సరి చేయిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ట్యాంక్ బండ్ సహా గణేష్ నిమజ్జనం చేపట్టే అన్ని మినీ ట్యాంక్ బండ్ల వద్ద వేగనియంత్రణ ఉండేలా చూస్తున్నారు. ప్రధానంగా కాంప్రహెన్సివ్ రోడ్ డెవలప్‌మెంట్ మెయింటెనెన్స్ ప్రొగ్రామ్ (సిఆర్‌ఎంపి) కింద నిర్వహణ చేపడుతున్న ప్రధాన రోడ్లపై వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఏ వాహనానికి ఎంత వేగం ఉండాలన్నది విధిగా వాహన దారులు తెలుసుకోవాలని చెబుతున్నారు. ఉదా.. కార్లకు కిలోమీటర్ పర్ హవర్ (కెఎంపిహెచ్) 60 వేగం , అదే స్కూలు బస్సులు , ద్విచక్ర వాహనాలు, మార్కెట్‌లకు కూరగాయలు తరలించే వాహనాలు, లారీలు తదితర ఇతర వాహనాలు 50 స్పీడ్ లిమిట్ లోనే వెళ్లాలని సూచిస్తూ బోర్డులను జిహెచ్‌ఎంసి, పోలీసు శాఖ ఏర్పాటు చేస్తోంది. గణేశ్ నిమజ్జనం జరిగే వరకైనా కాస్త రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసేందుకు ఈ చర్య తోడ్పడవచ్చని అంచనా వేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఏదైతేనేం.. ఛలానాలకు కాసులు చెల్లించడం ద్వారా జేబులు గుల్ల చేసుకోక తప్పడం లేదని సాధారణ వాహన దారులు వాపోతున్నారు. ఉదయం లేచింది మొదలు రోడ్డెక్కితే చాలు తమ జేబులను గుల్ల చేసేందుకు రోడ్లపై ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఒకరైతే.. బండి ఎక్కడైనా నిలిపి చిన్నపాటి పని చేసుకుని వద్దామంటే పార్కింగ్‌లో ఫీజులు చెల్లించక తప్పని పరిస్థితి నెలకొందని, భాగ్యనగరంలో ఏరకంగా చూసినా వెరసి జేబు ఖాళీ కాక తప్పడం లేదని వాహనదారులు చెబుతున్నారు.

అటు ట్రాఫిక్ ఛలానాలు విధించే పోలీసులు మాత్రం ప్రజల భద్రత కోసమే తాము ఛలానాల డ్యూటీలు చేస్తున్నామని, దయచేసి వేగంగా వెళ్లి ప్రాణాలు కోల్పోవద్దని వారు వివరిస్తున్నారు. కాగా ఉదా రాచకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుక్ అయిన కేసులనే తీసుకుంటే కేవలం ఇటీవల ఓ వారం రోజుల వ్యవధిలోనే 47 వేల కేసులు బుక్ అయ్యాయి. అంటే ఈ ఛలానాల ద్వారా ఖజానాకు 1 కోటి 4 లక్షల రూపాయల మొత్తం రానుందన్నమాట. మోటార్ వెహికిల్ యాక్ట్ కింద 47 వేల 224 కేసులకు గాను ఈ ఇంత మొత్తం రానుందంటే.. మొత్తం గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఏ స్థాయిలో కేసులు నమోదు అవుతున్నాయో వేరే చెప్పనక్కర లేదని పలువురు గుర్తు చేస్తున్నారు.

మహాత్మాగాంధీని స్మరించుకోవాలి : మంత్రి తలసాని

పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 26, ప్రభాత వార్త : దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మాగాంధీని స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఎంజి రోడ్‌లో గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి ఎంతో చరిత్ర ఉందని, ఈ రహదారికి కూడా ఎంజి రోడ్‌గా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భావితరాలకు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తలి అరుణగౌడ్, జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జిఎం.రమణారెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ శ్రీధర్, హార్టికల్చర్ అధికారి రాఘవేందర్ స్థానిక టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, ఆగష్టు26 ప్రభాతవార్త: ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శుక్ర వారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మున్నా కుమార్(23) బీహార్ రాష్ట్రం నుంచి ఈనెల 22న హైదరాబాద్‌కు వలస వచ్చి డోర్లు తయారు చేసే కంపెనీలో పని చేసుకుంటూ సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. 23న ఉదయం 10 గంటల సమయం లో ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

7.90 లక్షల సొత్తు స్వాధీనం

సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త: తాళం వేసి ఉన్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని స్నేహితునితో కలిసి భారీ చోరీలకు పాల్పడే అంతర్ రాష్ట్ర దొంగను మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి రూ.7.90 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా శివాజీనగర్‌కు చెందిన బైక్ మెకానిక్ పని చేసే షేక్ అమీర్ అలియాస్ అమ్ము (22) ఇటీవల బడంగ్‌పేట్‌కు చెందిన మాయా ఉమాదేవి ఇంటి తాళాలు పగులగొట్టి పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలతో పాటు రూ.80 వేల నగదును అపహరించాడు. అయితే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం మీర్‌పేట్ డిఐ జి.రామకృష్ణ తన సిబ్బందితో కలిసి భారీ బడంగ్‌పేట్ చౌరస్తాలో అమీర్‌ను అరెస్టు చేసి 150 గ్రాముల బంగారంతో పాటు ఐరన్ రాడ్, స్క్రూ డ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే విచారణలో అమీర్‌పై మహారాష్ట్ర, నిజామాబాద్, రాచకొండల పరిధిలో మొత్తం 20 దొంగతనాల కేసులు ఉన్నట్లు తేలింది. కాగా దొంగతనాలు చేసే మహారాష్ట్రకు చెందిన ఇతని స్నేహితుడు షేక్ అవెజీ పరారీలో ఉన్నట్లు ఎసిపి తెలిపారు.

స్నేహితుడిని హత్య చేసిన నలుగురి అరెస్టు

సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త: బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల స్నేహితుడిని హత్య చేసిన నలుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. శుక్రవారం బాలాపూర్ పిఎస్‌లో ఇన్స్‌పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ వాది-ఎ-సలాన్‌కు చెందిన సేల్స్‌మన్ పని చేసే మహ్మద్ నిస్సార్ తన స్నేహితులపై ఆధిపత్యం చెలాయిస్తూ దుర్భాషలాడడమే కాకుండా జైల్లో ఉన్న మరో స్నేహితుడి గురించి చెప్పి భయపెట్టాడు. దీంతో నిస్సార్ స్నేహితులు మహ్మద్ ఆసిఫ్, ఎజాజ్ ఖాన్, మహ్మద్ సాబిర్ ఖాద్రి, ఖాజా ఖలీముద్దీన్‌లు భయపడి నిసార్‌ను 24వ తేదీ అర్ధరాత్రి కత్తులతో పొడిచి హత్య చేశారు. కాగా దర్యాప్తు ప్రారంభించిన బాలాపూర్ పోలీసులు హత్య కేసు నిందితులను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ చేశారు.

దుకాణాలు మూసివేసిన వ్యాపారులు

ఉస్మాన్‌షాహి ట్రేడర్స్‌ఆధ్వర్యంలో దుకాణాలు మూసి వ్యాపారులు

బేగంబజార్, ఆగస్టు26 ప్రభాతవార్త:గోషామహాల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ అరెస్ట్‌కు నిరసనంగా ఉస్మాన్‌షాహి ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసి రాజాసింగ్‌కు మద్దతు పలికారు. ఓటిఎ అసోసియేషన్ అధ్యక్షులు బోయిని వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ హిందు ధర్మాన్ని కోసం పోరాడుతున్న ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌ను అరెస్ట్‌చేసి పిడియాక్టు నమోదు చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో రాహుల్‌గుప్త, వి.రాజేందర్‌ప్రసాద్,పి.రామచందర్, ఎస్.సుధాకర్,సంజయ్ అగర్వాల్, పవన్‌అగర్వాల్,మోహన్‌సింగ్, దిలిప్‌అగర్వాల్, ఆశ్విన్‌కుమార్, సతీష్‌కుమార్,సిద్దురెడ్డి,అరుణ్‌సింగ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేద్దాం

మ్యానిఫెస్టోలతో ప్రొ. సూర్య ధనంజయ ప్యానెల్ ప్రచారం

తార్నాక, ఆగస్టు 26 ప్రభాతవార్త: ఔటా ఎన్నికలల్లో భాగంగా ఓ.యూలోని అన్ని డిపార్ట్‌మెంట్లలో అధ్యాపకులను కలుస్తూ తమ ప్యానెల్‌కు మద్దతు తెలుపాలని ప్రొ.సూర్యధనంజయ ప్యానెల్ అద్యాపకులను కలిసి విజ్ఞప్తి చేశారు. సైన్స్ కాలేజ్, ఇంజనీరింగ్ కళాశాల, మాధ్యమెటిక్స్ తధితర డిపార్ట్‌మెంట్లలో తిరిగి అధ్యాపకులను కలిసి తమకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాత ఔటా ప్యానెల్ ప్రొ. మనోహర్ అక్కడే ఉండడంతో ధనంజయ ప్యానెల్‌కు విషెష్ చెప్పారు. అధ్యాపకుల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేద్దామని వారు చెబూతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ.సూర్యధనంజయ్, ప్రొ. జి.మల్లేశం, ప్రొ. కె.సరస్వతమ్మ రెడ్డి, డా. శ్రీనివాస్, డా. ఎం.రాధా కృష్ణ, కె.శశికాంత్ కులకర్ణి, డా. చలమల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 5 రూట్లలో పుష్పక్ ఏసీ బస్సులు : ఆర్.ఎం.వెంకన్న

కంటోన్మెంట్, ఆగస్టు 26 ప్రభాతవార్త: శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు పుష్పక్ ఏసీ బస్సుల్లో ఇంటర్నెట్ సౌకర్యం,వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్,స్మార్ట్‌కార్డు సౌకర్యాలు కల్పించినట్లు ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 5 రూట్లలో పుష్పక్ ఏసీ బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఆ బస్సులలో ప్రయాణించే వారికి వైసీ ఇంటర్నెట్, వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో పాటు (స్మార్ట్ కార్డు) సౌకర్యాలు నగదు రహిత లావాదేవీల సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మియాపూర్ (2) డిపో నుంచి 18 బస్సులు, కంటోన్మెంట్ డిపో నుంచి (22) బస్సులను శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 24 గంటల పాటు నడుపుతున్నామని ఆయన తెలిపారు. మియాపూర్, జేఎన్‌టీయూ, హైటెక్ సిటీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు, అదే విధంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ సంగీత్, తార్నాక, ఉప్పల్ రింగ్ రోడ్డు, ఎల్బీనగర్ మీదుగా శంషాబాద్‌కు ఏఎల్‌రూట్, జెబిఎస్,ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్, పర్యాటక భవన్, బంజారాహిల్స్ మీదుగా పి.వీ.హైవే మీదుగా ఏసీ రూట్, అదే విధంగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ప్యారడైజ్, ట్యాంక్‌బండ్ ఏఎం రూట్ బస్సులను అపరేట్ చేస్తున్నట్లు వెంకన్న తెలిపారు.

దివ్యాంగులను అన్నివిధాలుగా ఆదుకోవాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మోతీనగర్ రాయల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో వికలాంగులకు ట్రైసైకిళ్లను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఆగష్టు 26, ప్రభాతవార్త : సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా వారిని అన్ని విధా ఆదుకునేలా ముందుకు రావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోతీనగర్ ప్రాంతంలోని రాయల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను కేంద్ర ప్రభుత్వం స్కీమ్ ద్వారా అందజేశారు. ఎంతోమందికి కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా నిలుస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిపథకాన్ని అర్హులైన ప్రతిపేదవాడికి నేరుగా అందేలా బిజేపినాయకులు కార్యకర్తలు తమ వంతు కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్‌జిల్లా బిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, నియోజకవర్గం ఇన్‌చార్జ్ లంకల దీపక్‌రెడ్డి, బంగారు ప్రశాంత్, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, అనంతలక్ష్మీ, సుప్రియగౌడ్, కొలన్ సత్యనారాయణ, గూడురి శ్రీధర్‌రెడ్డి, సందీప్‌యాదవ్, అట్లూరి రామకృష్ణ, అల్లం సంగీత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలకు వస్తున్నారని.. ముందే సమాచారమిస్తున్నారు!

తూనికలు కొలతలశాఖలో సిబ్బంది అత్యుత్సాహం

పెట్రోల్‌బంకుల యజమానులకు ముందస్తు సమాచారం

తనిఖీల సమయాల్లో అప్రమత్తంగా ఉంటున్న నిర్వాహకులు

ఇతర సమయాల్లో మీటర్‌ట్యాంపరింగ్, కల్తీలతో దోపిడీ

పట్టుబడినా కేసుల నమోదు కాకపోవడంతో పలు విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త: వాహనాలు పెరిగాయి.పెట్రో ఉత్పత్తుల వాడకమూ పెరిగింది. ప్రస్తుతం ధనిక పేద అనే తేడా లేకుండా పెట్రోల్, డీజిల్, ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలుగా మారాయి.ప్రతి ఒక్కరూ ఏదోఒక వాహనం వినియోగిస్తూనే ఉన్నారు. వాటితో పాటు రవాణాకోసం నగర వ్యాప్తంగా అనేక రకాల వాహనాలు తిరుగతాయి. దీంతో ఇంధన వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుంది. ఈక్రమంలో వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు పెట్రోల్ బంక్ డీలర్లు, బంకుల యజమానులు అక్రమాలకు పాల్పడుతూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. తూనికలు కొలతల అధికారుల లెక్కల ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలో 500లకు పైగా పెట్రోల్ బంకులు ఉంటే అందులో హైదరాబాద్‌లో 178కాగా, రంగారెడ్డి పరిధిలో దాదాపు 330వరకు ఉంటాయి. ట్యాంపరింగ్ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తుండటంతో ఇటీవల తూనికలు కొలతల అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 8పెట్రోల బంకుల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 5లీటర్ల పెట్రోల్‌కు 25ఎంఎల్ తక్కువగా ఉన్నట్లు గుర్తించి మూడు బంకులపై కేసులు నమోదు చేశారు. అదే రోజు హైదరాబాద్ పరిధిలోని 10పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి కేసు నమోదు కాలేదు. దీంతో పలువురు వినియోగదారులు కేసులు నమోదు కాకపోడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహకుల సమాచారాన్ని ముందుగా చేరవేడయం వల్లే ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దాడులకు బయలుదేరేముందు నిర్వాహకులకు సమాచారాన్ని చేరవేయడం గానీ, క్రింది స్థాయి సిబ్బంది ద్వారా కానీ సమాచారం వెల్లడంతో బంక్‌ల నిర్వాహకులు మీటర్లను సెట్ చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

బంకుల్లో కనిపించని కొలమానాలు.. హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్‌బంకుల్లో సగానికిపైగా అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా బంకుల్లో కొలమానాలు లేని పరిస్థితి కనిపిస్తుంది.పెట్రోల్ డీజిల్ పోయించుకునేటప్పుడు వినియోగదారుడికి కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా, తక్కువ కొట్టినట్లు అనిపించినా చెక్ చేసుకునేందుకు ప్రతి బంకు లోనూ నిర్వాహకులు పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనల ప్రకారం ఫిల్టర్ టెస్ట్ పేపర్‌ను, డెన్సిటీ హైడ్రోమీటర్, 5లీటర్ల కొలమానం ప్రతి బంకులో అందుబాటులో ఉంచాలి. ఏవినియోగదారుడు అడిగినా నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని అందజేయాలి. కానీ ఎక్కడా ఆయా పరికరాలు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. ఒకవేళ ఎవరైనా వినియోగదారుడు తప్పనిసరిగా కావాలని అడిగితే నీకు ఇష్టమైతే పోయించుకో లేకుంటే లదు అంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని వాపోతున్నారు.

వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. బంకుల్లో వెళ్లినప్పుడు వినియోగదారులు ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా గమనించాలి. వాహనాల్లో పెట్రోల్ పోయించుకునే ముందు తప్పనిసరిగా ఎన్సార్‌పై జీరో అయిందో లేదో చూసుకోవాలి. పెట్రోల్ యంత్రంపై తూనికలు, కొలతలు శాఖ ముద్రను గమనించాలి. పెట్రోల్‌లో వైట్ పెట్రోల్, నాఫ్తా, కిరోసిన్ కలిపే అవకాశం ఉంది. అనుమానం వస్తే వెంటనే పెట్రోల్ పేపర్‌ను తీసుకుని పరిశీలించాలి. పెట్రోల్,డీజిల్‌పై అనుమానం వస్తే డెన్సిటీ హైడ్రోమీటర్ ఇవ్వకుంటే తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేయాలి.

గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందాం

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంతరావు

ధర్నాచౌక్, ఆగస్టు 26, ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంతరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కవాడిగూడలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులతో కలసి పర్యటించిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం ప్రతి గణేష్ మండపం వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయాలని, దేశభక్తుల ఫొటోలు పెట్టి, దేశం కోసం అమరులైన వారిని స్మరించుకుంటూ దేశభక్తి, దైవభక్తి ప్రజ్వలిల్లేలా గణపతి నవరాత్రులు జరుపుకోవటానికి అందరూ తరలి రావాలని కోరారు. మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవటానికి, గణేష్ ఉత్సవాలు జయ ప్రదం చేయటానికి గణేష్ మండప నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. మండపాల వద్ద ఏ సమస్యలు ఉన్నా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి తక్షణమే పరిష్కారం అయ్యే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణపతి విగ్రహాలను వినాయక సాగర్‌లోనే నిమర్జనం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు నవీన్‌గౌడ్, అనిల్‌కుమార్, మహేందర్‌బాబు, రితేష్‌కుమార్, నాగేష్ పాల్గొన్నారు.

కవాడిగూడ పర్యటన సందర్భంగా ప్రసంగిస్తున్న భగవంతరావు

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

తార్నాక, ఆగస్టు 25, ప్రభాతవార్త : జిహెచ్ఎంసీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వివిధ పనులు చేసి నెలలు గడుస్తున్నా తమకు బకాయిలు ఉన్న బిల్లులను చెల్లించడంలేదని పేర్కొంటూ సికింద్రాబాద్ కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు గండి కోట ఆనంద్‌కుమార్ ఆద్వర్యంలో పలువురు కాంట్రాక్టర్లు జోనల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వీరికి మద్దతుగా జిహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురెందర్ సింగ్ వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుంచి నేటి వరకు తాము పనులు చేసినా తమకు బిల్లులు రాక తమ కుటుంబ పోషణ బారమైందని, తమ వద్ద పని చేసిన వారికి డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని వారు వినతిపత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా తాము పనులు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. విజయ్‌కుమార్, కోషాదికారి వీరయ్య, ఎస్. శ్రీనివాస్, జి.రమేష్, దుబాయ్ నర్సింహ్మ, ఆర్.యాదయ్య, వెంకటేష్, ఎం.రాజు పలువురు పాల్గొన్నారు.



జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంట్రాక్టర్లు

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి
- కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, ఆగస్టు 25, ప్రభాతవార్త : ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలి మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లి ఎరుకల బస్తీలోని ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ఛండీ హోమం పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. మానసిక వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలన్నారు. శ్రావణ మాసంలో అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కపిల్ రాజ్, రాజ్‌గోపాల్, మల్లేశ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారేడ్‌పల్లిలోని అమృత వర్షిని డెప్‌అండ్ డమ్ విద్యార్థులకు అన్నదానం చేశారు.

డెప్ అండ్ డమ్ విద్యార్థులతో కార్పొరేటర్ కొంతం దీపిక

దళిత సంఘం సభ్యులతో సమావేశం

దుండిగల్, ఆగస్టు 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌కు చెందిన దళిత సంఘం నేతలు గురువారం మేడ్చల్ జిల్లా తెరాస అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ పలు సమస్యలను పరిష్కరించాని విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందిచిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, భౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టయ్య, బైండ్ల గోపాల్, బాల కృష్ణ, రమేష్, పోచయ్య, యాదయ్య, నారాయణ, గోపాల్ సురేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దళిత సభ్యులతో సమావేశమైన శంభీపూర్ రాజు

కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి తరళిన టీఆర్ఎస్ నేతలు

నార్సింగి, ఆగస్టు 25, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నూతన భవన ప్రారంభోత్సవంకు గండిపేట్ మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. స్వయంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగనుండడంతో నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. గండిపేట్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రామేశ్వరం నర్సింహ్మ, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్ శ్రేణులు వెళ్లారు. సీఎం సభకు వెళ్లిన వారిలో సీనియర్ నేతలు గొల్ల నాగేష్ యాదవ్, పత్తి శోభారాజు, హరిశంకర్, వెంకటేష్, కార్పోరేటర్ పత్తి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. అలాగే మణికొండ మున్సిపల్ నుంచి ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, నాయకులు కుమార్‌లు కూడా కలెక్టరేట్ భవన ప్రారంభానికి వెళ్లారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌ల నాయకత్వంలో సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు నాగరాజు, సుమన్‌గౌడ్, పాండు, మలాకిరత్నంలతో పాటు కార్పోరేటర్ సాగర్‌గౌడ్ తదితరులు జై తెలంగాణ... జైజై తెలంగాణ... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కొంగరకలన్‌కు పది బస్సులు, 40.కార్ల ర్యాలీతో తరలి వెళ్లారు.

సభకు తరలి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకుల దృశ్యం

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శిక్ష తప్పదు

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 25, ప్రభాతవార్త : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శిక్ష తప్పదని ఏసిపి శంకర్‌రాజు పేర్కొన్నారు. గురువారం బేగంపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బోయినపల్లిలోని పల్లవి స్కూల్‌లో విద్యార్తులకు ట్రాఫిక్ నిబంధనలపై బేగంపేట ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడిపించరాదని, అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. హెల్మెట్‌లు ధరించేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సూచించాలని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్ష జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతీ విద్యార్థి ట్రాఫిక్ నియ మ నిబంధనలపై అవగాహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, పలు వురు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎసిపి శకంర్‌రాజు

నిరంతర ప్రజా సేవకుడు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్‌రావు

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 25, ప్రభాతవార్త : దైవచింతనతో పాటు నిరంతరం ప్రజా సేవకుడు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు అని ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ కొనియాడారు. గురువారం వివేకానందనగర్ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో దివంగత నేత వడ్డేపల్లి నర్సింగరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ధాతృత్వంతో శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ వేసిన షెడ్‌ను కార్పోరేటర్ రోజదేవి రంగారావుతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ వేసిన షెడ్‌ను నిర్మించడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా రాజేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. దివంవగత వడ్డేపల్లి నర్సింగరావు నిరంతరం దైవచింతనతో ఉంటూ నిస్వార్థంగా ప్రజా సేవ చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రంగారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, రాంచందర్, హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

షెడ్‌ను ప్రారంభించిన గాంధీ, రాజేశ్వరరావు

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సి.పి. ఆనంద్

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను అదుపు చేయడంలో, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్‌ను నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్ రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ అభినందనలు తెలియజేశారు.

గిరిజామనోహర్‌బాబుకు డా. దేవులపల్లి రామానుజరావు సాహితీ పురస్కార ప్రదానం

నాంపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : డా. దేవులపల్లి రామానుజరావు 105వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు గురువారం ఉదయం బొగ్గుల కుంట పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ప్రముఖ విమర్శకుడు గన్నమరాజు గిరిజామనోహర్‌బాబుకు డా. దేవులపల్లి రామాను జరావు సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షత వహించి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు తదితర సాహితీవేత్తలతో కలిసి గిరిజామనోహర్‌బాబును ఘనంగా సత్కరించి సాహితీ పురస్కారంతో పాటు 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి రామానుజరావు సారస్వ త పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలకు ఎదురులేని నాయకుడుగా ఉంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సుదీర్ఘ కాలం సెనేట్, సిండికేట్ సభ్యుడుగా, కొంతకాలం ఇన్‌చార్జ్ ఉపాధ్యక్షుడుగా వ్యవహరించి అభివృద్ధి పథంలో నడిపించడంలో తనవంతు పాత్ర పోషించారన్న ఆయన సారస్వత పరిషత్తును వజ్ర సంకల్పంతో నిలబెట్టిన మహానుభావుడని కొనియాడారు. డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో 1944 లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షుడుగా ఉన్న కాలంలో సారస్వత పరిషత్తులో సభ్యుడుగా ప్రవేశించిన దేవులపల్లి రామానుజరావు 5 దశాబ్దాలపాటు సారస్వత పరిషత్తు అభివృద్ధి లో సర్వంతానై అవిరళ కృషిచేశారని తెలిపారు. ప్రతీయేటా ఆగస్టు 25న ఆయన జయంతిని జరుపుతూ సాహితీమూర్తికి రామానుజరావు పేరిట ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్లు వివరించారు. చివర గా పురస్కార స్వీకర్త గిరిజామనోహర్‌బాబు దేవులపల్లి రామానుజరా వు పచ్చతోరణం కావ్యంపై ప్రత్యేక ప్రసంగం కావించారు.

గిరిజామనోహర్‌బాబును సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామారావు తదితర అతిథులు

రాజాసింగ్ శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించిన బిజెపి శాసన సభ్యుడు రాజాసింగ్ శాసనసభ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు రాష్ట్ర బహిష్కరణ చేయాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎప్పుడూ శాంతి ఉండాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ కోరుకోవడం లేదన్నారు. ప్రశాంత వాతావరణం ఉన్న రాష్ట్రంలో మతచిచ్చు పెట్టాలని బిజెపి చూస్తుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రాజాసింగ్ మొదటినుంచి సమాజంలో విషం చిమ్ముతున్నాడని, గతంలో కొంతమంది ప్రజలకు చెందిన ఆహారపు అలవాట్ల విషయంలో అలాగా మాట్లాడారని గుర్తుచేశారు. మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసే వ్యక్తి రాజాసింగ్ అని ఆయన ఎప్పుడు మతం గురించే మాట్లాడతారని ఏరోజు నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. ఈసమావేశంలో బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, జేఏసీ నేతలు కొమ్ము తిరుపతి, సురేందర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గజ్జెల కాంతం, నరేందర్‌గౌడ్

రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి జెఏసి ఆవిర్భావం
- రాష్ట్ర చైర్మన్‌గా రాచాల యుగంధర్‌గౌడ్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బిసి రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి పొలిటికల్ జేఏసీ ఆవిర్భ వించింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి మండల్ 104 వ జయంతి సందర్భంగా బిసిల స్థితి గతులు భవిష్యత్ కార్యాచరణ అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిసి మండల్ చిత్రపటానికి నివాళ్లు ర్పించారు. ఈసమావేశంలో రాష్ట్రంలోని దాదాపు 80కులసంఘాల నాయకులు పాల్గొని బిసిపొలిటికల్ జేఏసిని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా వనపర్తి జిల్లాకు చెందిన రాచాల యుగేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ సంఘాల ద్వారా బిసిల సంక్షేమం కొరకు పనిచేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయడం కొరకే బిసి పొలిటికల్ జేఏసీ పనిచేయాలన్నారు. అనంతరం చైర్మన్ యుగేందర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పొలిటికల్ జేఏసి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిసిలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని, కలిసి కట్టుగా ఉండకపోతే చట్టసభోల్ల బిసిలు అడుగు పెట్టలేరన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిల జనాబా దామాషా ప్రకారం ఎంపి, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కబిసి నాయకుడు జేఏసీకి మద్దతివ్వాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో బిసి పొలిటికల్ చేఏసి తరపున అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటామన్నారు. ఈసమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, బిసి దళ్ జాతీయ అధ్యక్షులు కుమారస్వామి, కల్లుగీత సంఘాల జేఏసీ చైర్మన్ బాలరాజుగౌడ్, దూదేకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సత్తార్ సాహేబ్, బిసి రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్, రామ్మూర్తి గౌడ్, విద్యార్థిసంఘం అధ్యక్షులు నరేష్‌చారి, పాలూరు రామకృష్ణ, మహిళాసంఘం అధ్యక్షుఉరాలు గంగపురం పద్మ సెంట్రల్ యూనివర్సిటీ ఓబిసి అధ్యక్షులు శివ, మధులత, భీమన్ననాయుడు, బాలరాజు, శేఖర్, హారతి, మహేందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ యుగేందర్‌గౌడ్ తదితరులు

సిపిఐ నగర కౌన్సిల్ సభ్యుడిగా వెంకటస్వామిగౌడ్

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : సిపిఐ హైదరాబాద్ నగర కౌన్సిల్ సభ్యుడిగా బి.వెంకటస్వామిగౌడ్ ఎన్నికయ్యారు. నగరంలో జరుగుతున్న పార్టీ 23వ మహాసభల్లో ప్రస్తుతం ముషీరాబాద్ నియోజకవర్గం కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతున్న వెంకటస్వామిగౌడ్‌కు నగర కమిటీ సభ్యుడిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వెంకటస్వామిగౌడ్ మీడియాతో మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల్లో సిపిఐ పార్టీ పట్ల ఆదరణ పెంచే విధంగా తన కార్యక్రమాలుంటాయన్నారు. పార్టీ తనపై నిలిపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక వధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

అన్నదానం చేస్తున్న యుగంధర్ రెడ్డి తదితరులు

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

కంటోన్మెంట్, ఆగస్టు 25 ప్రభాతవార్త : ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కాంగ్రెస్ సేవాదళ్ నేత కనుకుల యుగంధర్ రెడ్డి తెలిపారు. గురువారం కంటోన్మెంట్ డైమండ్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ తన తాతగారైనా మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్‌రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- మర్రి రాజశేఖర్‌రెడ్డి

చెక్కులను అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్దాల నర్సింహ్మ సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరైన పి.స్వాతి, టి.నర్సమ్మ, టి.భాగయ్య, జె.సాయిరామ్, సి.హెచ్.సుమలత, సికిందర్, మీనాలకు మంజూరైన చెక్కులను గురువారం మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు ప్రభాకర్, టిఆర్ఎస్ నాయకులు ప్రవీ ణ్ యాదవ్, నవీన్, కాశీమ్, మహేశ్ పాల్గొన్నారు.

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోండి

అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : వచ్చే మంగళవారం జరగనున్న శ్రీవినాయకచవితి పండుగను పురస్కరించుకుని డివిజన్‌లోని మండపాలకు ఏలాంటి అటంకం కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలుగా గురువారం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సంబంధిత అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఫారెస్ట్ అండ్ హార్టికల్చర అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె మండపాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. శ్రీవినాయకచవితి పండుగను ప్రజలు శాంతియుతంగా ఆనందాలతో జరుపుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఏలాంటి గోడవలకు తావు ఇవ్వరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, డివిజన్ నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, మహేష్, సత్యనారాయణలాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశీయ భాషల్లోకి తెలంగాణ బాలసాహిత్యం తీసుకువెళ్లాలి

రవీంద్రభారతి, ఆగస్టు 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం నుండి దేశానికి తలమానికంగా నిలిచే బాలసాహిత్యం విరివిగా వస్తుందని, ఆ సాహిత్యాన్ని అన్ని భారతీయ భాషలతోపాటు ఆంగ్లంలోకి అనువదించి తీసుకువెళ్లేందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ కృషిచేయాలని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ సూచించారు. గురువారం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో పలువురు సాహితీవేత్తలు కె.పి.అశోక్‌కు మార్, ఎం.నారాయణశర్మ, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ డా. ఎన్.యాదగిరిరావు తదితరులతో కలిసి జూలూరు పత్తిపాక మోహన్‌ను ఘనంగా సత్కరించి మాట్లాడారు. నేటితరం బాలలకు పాఠశాల స్థాయి నుండే ప్రజాస్వామ్య భావజాలం, లౌకికతత్వాన్ని ప్రబోధించే కథలు, వైజ్ఞానిక కథలు విరివిగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. కులమత విద్వేషాలకు చరమగీతం పాడేవిధంగా బాలలను ఉద్దేశించి రచనలు చేయాలని మోహన్‌ను ఆయన కోరారు.

పత్తిపాక మోహన్‌ను సత్కరిస్తున్న జూలూరు

27న గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం ఈనెల 27న సోమాజిగూడలోని యునిఎక్స్‌ఫర్ట్ కార్యాలయంలో గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈమేరకు గురువారం రాజ్‌భవన్‌రోడ్‌లోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజర్ పవన్‌తో కలిసి మాట్లాడారు. యుఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్, ఐర్లాండ్, సింగపూర్, దుబాయ్, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి 55పైగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్‌కు విద్యార్థులు హాజరుకావడం ద్వారా స్టడీ ఆప్షన్స్, వీసా అవసరాలు, అడ్మిషన్ వివరాలు, ప్రయాణ అవసరాలతోపాటు స్కాలర్‌సిప్ ఎంపికలను నేరుగా ప్రతినిధులతో మాట్లాడి తెలుసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి, తగిన సమాచారాన్ని పొందడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పూర్తి ప్రాసెసింగ్‌ను యూని ఎక్స్‌పర్ట్ ఉచితంగా తీసుకుంటుందని పేర్కొన్నారు.

రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన కాచిగూడ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో దెబ్బతిన్న సిసి రోడ్ల స్థానంలో కొత్త రోడ్లను వేయించాలని, కొన్ని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, మంచినీరు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బస్తీలు కాలనీలలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని భూమన్నగల్లీ లైన్‌లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, ఫాగింగ్ తదితర సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, టిఆర్ఎస్ నాయకులు బాబ్జీ, భీష్మ, డిసి వేణుగోపాల్, ఎసిపి సాయిబాబా, ఎఇ ప్రేరణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కాలేరు వెంకటేష్

ఏనాట్య ప్రక్రియకైనా ప్రజాధారణ ముఖ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : భరతనాట్యమైనా, కూచిపూడి ఐనా, కథక్ కానీ మరే ప్రాంత శాస్త్రీయ నాట్యప్రక్రియ కైనా ప్రజాధరణ ముఖ్యమని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కనకదుర్గ నృత్యవిభావరి 4వ దశాబ్ది ఉత్సవం నిర్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి హాజరై ప్రసంగించారు. తెలుగు విశ్వవిద్యాలయం రిజి

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్ 6వ వార్డుల జవహర్ రైల్వే కాలనీలో రూ.15 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, బోర్డు సభ్యుడు రామకృష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. 6వ వార్డు జవహర్ రైల్వే కాలనీ, జూపిటర్ కాలనీలో ఎమ్మెల్సీ ప్రభాకర్ నిధుల ద్వారా రూ.15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పైప్‌లైన్ పనులను కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మద, మహిళా నాయకురాలు నివేదిత, పున్యవతి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు సదానంద్ గౌడ్, దినా నాథ్ యాదవ్, పెంట శ్రీహరి, ముప్పిడి మధుకర్, పనస సంతోష్, ఉమా శంకర్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 5వ వార్డు శేషాచల కాలనీలో రూ.8 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు.

నిజాంపేట్‌లో మదర్ థెరిస్సా జయంతి

మదర్ థెరిస్సా జన్మదిన వేడుకల్లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, ఆగష్టు 26 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధి రాజీవ్‌గృహకల్పలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శుక్రవారం తెరాస సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవని నమ్మిన మదర్ థెరిస్సా జీవితాం తం సేవకే అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, లాలయ్య, మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రదాలినాయుడు,నర్సింహారావు, ప్రభాకర్ రెడ్డి, పితాని శ్రీనివాసరావు, వెంకటేశ్వర్‌రావు, పోతుల శ్రీనివాస్‌రావు, సల్లాది శివ, డి.బుజ్జి, ఎం.మూర్తి, మాలాద్రి,అద్దంకి శ్రీనివాసరావు, పల్లె శ్రీనివాసరావు, నాగభూషణం, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి: ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

వృద్ధురాలి సమస్యలు అడుగుతున్న ఎమ్మెల్యే

అల్వాల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్లలో ఆయన పర్యటించడం జరిగింది. 80లక్షలు వ్యయంతో కొంపల్లి రహదారి నుంచి స్వర్గధామం వరకు ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ జితేందర్ నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం డివిజన్ పరిధిలోని సాయిదత్త కాలనీలో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కెలసి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. బాక్స్‌డ్రైన్, కమ్యూనిటీ హాల్ తదితర సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నియోజకవర్గంలో ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని మైనంపల్లి స్పష్టం చేశారు. దీర్ఘకాలికమైన అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

ముదిరాజ్ మహాసభ గ్రేటర్ యూత్ కార్యదర్శిగా వెంకీ ముదిరాజ్

వెంకీ ముదిరాజ్‌కు నియామకపత్రం ఇస్తున్న కాసాని జ్ఞానేశ్వర్, సురేందర్ ముదిరాజ్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 26,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ యూత్ కార్యదర్శిగా ఫిలింనగర్ మాగంటి కాలనీకి చెందిన డి.వెంకీ ముదిరాజ్ (వెంకటేశ్వరరావు) నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, నగర అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా కాసాని మాట్లాడుతూ సంఘంలో ఉత్తమంగా పనిచేస్తున్న వారికి పదవులు ఇచ్చి గుర్తిస్తామని పదవులు పొందిన వారు ముదిరాజ్ కులంలోని పేద వారికి సహాయ సహకారాలు అందించడంతోఆటు సంఘం కోసం పనిచే యాలని సూచించారు. వెంకీ ముదిరాజ్ మాట్లాడుతూ తనను నమ్మి ఈపదవి అప్పగించినందుకు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సత్యనారారాయణ ముదిరాజ్, వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రిస్తున్న శాస్త్రికి ప్రభుత్వవిప్ సన్మానం

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 26, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1కు చెందిన శాస్త్రి ఆల్విన్‌కాలనీ ఫేస్ 1 బస్‌స్టాప్ చౌరస్తా వద్ద నిత్యం ట్రాఫిక్ నియంత్రణలో పాలుపంచుకుంటూ, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాఫిగా ప్రయాణం సాగేలా వామనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి అండగా నిలుస్తున్నారు. నిస్వార్థంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న శాస్త్రిని శుక్రవారం ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా సాఫిగా ప్రయాణం సాగేలా వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి అండగా నిలుస్తున్న శాస్త్రి సేవలు అమోఘం అన్నారు.

మహిళా కాంగ్రెస్ గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్‌గా శంభుల ఉషశ్రీ గౌడ్

నియామకపత్రం అందజేస్తున్న విహెచ్, వరలక్ష్మీ

